RNI No: APTEL /25/A2860

సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 94 | పేజీలు : 4 | మంగళవారం 6 అక్టోబర్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



శ్రీశైలం దేవీ శరన్నవరాత్రులకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లకు ఆహ్వానం

- శ్రీశైలంలో దసరా ఉత్సవాలు
- అక్టోబర్ 11 నుంచి 20 వరకు పది రోజుల పాటు వేడుకలు
- తొమ్మిది రోజుల పాటు నవదుర్గ రూపాల్లో దర్శనమివ్వనున్న భ్రమరాంబిక



100 కోట్ల ప్రయాణాలతో 'స్త్రీ శక్తి' చారిత్రాత్మక ఘనత

స్త్రీశక్తి పథకం కింద 100 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు పూర్తి
రోజుకు సగటున 24 లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం
ఈ పథకం ద్వారా మహిళలకు రూ.3,550 కోట్ల ఆదా జరిగిందన్న సీఎం
మహిళలతో పాటు ఆర్టీసీ సిబ్బందికి ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు

అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో మహిళల కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'స్త్రీశక్తి' పథకం చారిత్రాత్మక మైలురాయిని చేరుకుంది. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా మహిళలు 100 కోట్లకు పైగా ఉచిత బస్సు ప్రయాణాలు పూర్తి చేసుకున్నారు. ఈ ఘనత పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆదరణ, మాతృమూర్తుల ఆమోదంతోనే ఈ విజయం సాధ్యమైందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "గత ఏడాది ఆగస్టు 15న ప్రారంభమైన స్త్రీశక్తి పథకం, 100 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలను పూర్తి చేసుకోవడం ఎంతో గర్వకారణం. రోజుకు సగటున 24 లక్షల మంది మహిళలు ఈ సదుపాయాన్ని వినియోగించుకుంటున్నారంటే ఈ పథకం వారి జీవితాల్లో ఎంతగా భాగమైపోయిందో అర్థమవుతోంది" అని తెలిపారు. చదువుకునే విద్యార్థినులు, ఉద్యోగాలకు వెళ్లే మహిళలు, రోజువారీ ఉపాధి కోసం ప్రయాణించే వారికి ఉచిత బస్సు ప్రయాణం ఎంతో శక్తినిచ్చిందని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రయాణ ఖర్చుల భారాన్ని తగ్గించి, తమ అవసరాల కోసం స్వేచ్ఛగా ప్రయాణించే భరోసాను ఈ పథకం అందిస్తోందన్నారు. ఇప్పటివరకు ఈ పథకం ద్వారా మహిళలు రూ.3,550 కోట్ల మేర ఆదా చేసుకున్నారని, ఇలా ఆదా అయిన ప్రతి రూపాయి వారి పిల్లల చదువుకు, కుటుంబ అవసరాలకు ఉపయోగపడాలన్నదే తమ ప్రభుత్వ ఆకాంక్ష అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ చారిత్రాత్మక విజయాన్ని సాధ్యం చేసినందుకు రాష్ట్రంలోని మహిళలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా, పథకం విజయవంతం కావడంలో అహర్నిశలు కృషి చేసిన ఆర్టీసీ యాజమాన్యానికి, సిబ్బందికి చంద్రబాబు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. 2024 ఎన్నికల వేళ కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో స్త్రీ శక్తి పథకం ముఖ్యమైనది.




సైబర్ బ్యూరో మెగా ఆపరేషన్

- 100 మందికి పైగా ఏజెంట్లు అరెస్ట్!
- దక్షిణ రాష్ట్రాల్లో సైబర్ సెక్యూరిటీ బ్యూరో భారీ ఆపరేషన్
- సైబర్ నేరగాళ్లకు మ్యూల్ ఖాతాలు అందిస్తున్న 100 మందికి పైగా అరెస్ట్
- ఏపీ, తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల్లో ఏకకాలంలో సోదాలు
- హైదరాబాద్ డాక్టర్‌ను మోసం చేసి రూ.11 కోట్లు కాజేసిన కేసులో దర్యాప్తు
- దుబాయ్, ఇతర దేశాల్లోని నేరగాళ్లతో సంబంధాలపై అధికారుల ఆరా

బార్ల యజమానులకు నష్టం లేదు..

వినియోగదారులపై స్వల్ప భారం



- ప్రివిలేజ్ ఫీజుతో బార్ల యజమానులకు నష్టం లేదన్న మంత్రి జూపల్లి
- వినియోగదారులపై పడేది స్వల్ప భారమేనని స్పష్టీకరణ
- బీఆర్ఎస్ హయాంలో మద్యం ఆదాయం 260 శాతం పెరిగిందని వెల్లడి

హైదరాబాద్

రాష్ట్రంలో కొత్తగా ప్రతిపాదించిన ప్రివిలేజ్ ఫీజు వల్ల బార్ల యజమానులకు ఎలాంటి నష్టం జరగదని, వినియోగదారులపై మాత్రమే స్వల్ప భారం పడుతుందని తెలంగాణ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. ప్రివిలేజ్ ఫీజును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బార్స్ అండ్ రెస్టారెంట్స్ అసోసియేషన్ చేపట్టిన నిరసనలపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మద్యం ధరలు పెంచడం వల్ల ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందే తప్ప, వినియోగం పెద్దగా తగ్గదని గత అనుభవాలు చెబుతున్నాయన్నారు. హైదరాబాద్ నగరం అప్‌గ్రేడ్ అయినందున, ఇతర రాష్ట్రాల్లో ఉన్న విధంగానే ఇక్కడా బార్ లైసెన్సులను జారీ చేశామని తెలిపారు. ఈ కొత్త రుసుము బార్ - మిగతా3లో

హార్మూజ్ జలసంధిలో నౌకపై దాడి..

- 11 మంది భారత నావికులకు గాయాలు
- హార్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకపై మరోసారి దాడి
- పనామా నౌకపై దాడిలో 11 మంది భారతీయులకు గాయాలు
- గాయపడిన సిబ్బందిని ఒమన్ ఆసుపత్రికి తరలించి చికిత్స
- నౌకలపై దాడులను తీవ్రంగా ఖండించిన భారత ప్రభుత్వం
- ఈ దాడులు వెంటనే ఆగాలని, శాంతిని నెలకొల్పాలని భారత్ డిమాండ్





కాంగ్రెస్ ప్రభుత్వం దిశానిర్దేశం కోల్పోయింది

- మాజీ మావోయిస్టులను తమ పార్టీలోకి ఆహ్వానించిన కవిత
- ప్రజాసేవ చేసేందుకు మాజీ మావోలు తమ పార్టీలో చేరాలన్న కవిత
- వేములవాడ ఆలయంలో మేత, నీరు లేక గోవులు మరణిస్తున్నాయని ఆవేదన

వంటింటిపై బియ్యం భారం

- తెలంగాణలో బియ్యం ధరలు సామాన్యులకు షాక్ ఇస్తున్నాయి.
- కిలో సన్న బియ్యం ధర రూ.80 నుంచి రూ.90 వరకు చేరడంతో వంటింటి బడ్జెట్‌పై భారం పెరిగింది
- ఎల్‌నినో ప్రభావం, ముందస్తు నిల్వలు, ఇతర రాష్ట్రాలకు పెరిగిన డిమాండ్
- ప్రభుత్వ కొనుగోళ్లు, రవాణా-మిల్లింగ్ ఖర్చులు వంటి కారణాలతో ధరలు పెరిగినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.



హైదరాబాద్

మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టుగా తయారైంది సామాన్యుడి పరిస్థితి. ఇప్పటికే పప్పులు, నూనెలు, ఉప్పు వంటి నిత్యావసరాల ధరలు భారం మోపుతుండగా.. ఇప్పుడు బియ్యం ధరలు కూడా షాకిస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు కిలో రూ.45 నుంచి రూ.50 మధ్య ఉన్న సన్న బియ్యం ధరలు ప్రస్తుతం రూ.80 నుంచి రూ.90 వరకు చేరడం వంటింటి బడ్జెట్‌ను బెంబేలెత్తిస్తోంది. తెలంగాణలో సన్నాల సాగు రికార్డు స్థాయిలో ఉన్నప్పటికీ బియ్యం ధరలు మాత్రం తగ్గకపోవడం వినియోగదారుల్లో ఆందోళన కలిగిస్తోంది. అసలు ఈ ధరలు ఎందుకు పెరుగుతున్నాయి? ఇది సహజమైన పెరుగుదలా? వ్యాపారుల నిల్వల ప్రభావమా? ఎల్‌నినో వంటి వాతావరణ పరిస్థితుల ప్రభావమా? అనే ప్రశ్నలు ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి. మరీ ముఖ్యంగా గత రెండు నెలల్లో బియ్యం ధరలు ఒక్కసారిగా పెరగడం సామాన్యులను షాక్‌కు - మిగతా3లో



స్థానిక సంస్థల్లో 34 శాతం బీసీ కోటా..

సుప్రీంకోర్టులో గెలుస్తాం

- ఢిల్లీలో న్యాయ నిపుణులతో చర్చలు జరిపిన టీడీపీ నేతలు
- బీసీలంటే వైసీపీకి ఎందుకంత వ్యతిరేకత అని రామ్మోహన్ నాయుడు ప్రశ్న
- బీసీలకు రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని మండిపాటు

మంగళవారం 6 అక్టోబర్ 2026

సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

సవితమ్మ ను...యాపిల్ హారంతో సన్మానించిన నిమ్మల శ్రీధర్.

గోరంట్ల అక్టోబర్ 6 సీమ వార్త సాయంత్రం.



గోరంట్ల పట్టణ బస్టాండులో పేద ప్రజల సౌకర్యార్థం మంత్రి సవితమ్మ సొంత నిధులతో అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన నేపథ్యంలో మండల టిడిపి సీనియర్ నాయకులు, నిత్యశ్రీ గోల్డ్ షాప్ యజమాని నిమ్మల శ్రీధర్ వినూత్న తరహాలో యాపిల్ కాయలతో భారీ గజమాలను తెప్పించి పట్టణ ప్రధాన రహదారిలో తన ఇంటి సమీపంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురుబ మహేంద్ర, సింగిరెడ్డిపల్లి శ్రీకాంత్, చౌడేశ్వరి కాలనీ బండా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తీరు మార్చుకోకుంటే...

.....జగన్ కు, వైసీపీ నాయకులకు మంత్రి సవిత హెచ్చరిక

....రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్న సీఎం చంద్రబాబు

....ఓర్వలేక పోతున్న జగన్

.....సొంత పార్టీ నాయకులనే పాట్టన పెట్టుకునె సంస్కృతి గొడ్డలి పార్టీది

.....శాంతి భద్రతల విఘాతానికి, అభివృద్ధిని అడ్డుకోవాలని కుట్రలు

....సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోనున్న సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్

.....సీఎం చంద్రబాబు స్ఫూర్తితో సొంత నిధులతో పేదల కడుపు నింపుతున్నాను.

.....గతంలో పెనుకొండలో సొంత నిధులతో వెయ్యి రోజుల పాటు అన్న క్యాంటీన్ నిర్వహించా.

.....ఇపుడు గోరంట్లలో పేదల కడుపు నింపుతున్నాను : మంత్రి సవితలి

.....గోరంట్లలో... సొంత నిధులతో అన్న క్యాంటీన్ ప్రారంభం.

పాల్గొన్న....ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, నియోజకవర్గ ఇన్చార్జ్ నరసింహారావు.



జగన్ మీ సంగతి తేలుస్తాం..!!

గోరంట్ల అక్టోబర్ 6 సీమ వార్త సాయంత్రం.

'రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, అభివృద్ధిని అడ్డుకున్నా చూస్తూ ఊరుకోబోమని సరైన సమయంలో మీ సంగతి తేలుస్తామని' జగన్ కు, వైసీపీ నాయకులకు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హెచ్చరించారు. రాష్ట్రంలో సంక్షేమాన్ని, అభివృద్ధిని జోడు గుర్రాల్లా కూటమి ప్రభుత్వం పరుగులు పెట్టిస్తోందన్నారు. అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి, సీఎం చంద్రబాబు పేదల కడుపు నింపుతున్నారన్నారు. ఆయన స్ఫూర్తితో గతంలో పెనుకొండలో, ఇప్పుడు గోరంట్ల లో కేంద్రంలో తన సొంత నిధులతో అన్న క్యాంటీన్ ను - మిగతా 3లో







ఆరోగ్య సంరక్షణ బలోపేతం..!!

....శ్రీ సత్యసాయి జిల్లాలో గ్రామీణ ఆరోగ్య సంరక్షణ బలోపేతం

.....10 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం.

..... రూ, 3.27 కోట్ల వ్యయంతో అందుబాటులోకి నూతన భవనాలు

....గ్రామీణ ప్రాంతాల్లో ముంగిటికే మెరుగైన ప్రాథమిక, నివారణ వైద్య సేవలు.

....ప్రజలకు తగ్గునున్న ఆర్థిక భారం.. పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్



పల్లెలకు.... హైటెక్ టెక్నాలజీ మొబైల్ ల్యాబ్..!!

.....విద్యార్థులు సైద్ధాంతిక విద్యకే పరిమితం కాకుండా ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

....ఎలక్ట్రానిక్స్, రోబోటిక్స్, మైక్రోకంట్రోలర్లు మరియు 3డి ప్రింటింగ్‌లో ప్రత్యక్ష ప్రయోగాలు

.....విద్యార్థులకు ఉచితంగా ప్రాక్టికల్ డిజిటల్ విద్యను అందించే వినూత్న మొబైల్ ల్యాబ్

....జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో ప్రదర్శనలు మరియు శిక్షణ

.....జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్



కొత్తచెర్వు ,అక్టోబర్,06: సీమ వార్త సాయంత్రం.

పాఠశాల, కళాశాల విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.మంగళవారం కొత్తచెర్వు జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ఉమ్మడి భాగస్వామ్యంతో సిద్ధం చేసిన "ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్" ప్రత్యేక వాహనాన్ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆధునిక విద్యను అందించడంలో ఈ మొబైల్ ల్యాబ్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల విద్యార్థులకు కూడా హై-టెక్ పరిజ్ఞానాన్ని నేరుగా చెంతకే చేర్చడం అభినందనీయమని కొనియాడారు.ఈ మొబైల్ ఇన్నోవేషన్ ల్యాబ్ ద్వారా విద్యార్థులకు పలు నూతన సాంకేతిక అంశాలపై ప్రాక్టికల్ శిక్షణ అందిస్తున్నారు.ఎలక్ట్రానిక్ కాంపోనెంట్లు, సెన్సార్లు, మోటార్లు, స్విచ్‌లు మరియు ప్రాథమిక సర్క్యూట్ డిజైనింగ్‌పై అవగాహన. నిత్యజీవితంలో విద్యుత్ మరియు ఎలక్ట్రానిక్ వ్యవస్థలు ఎలా - మిగతా 3లో

సీమ వార్త సాయంకాలం

మంగళవారం 6
అక్టోబర్ 2026

తీరు మార్చుకోకుంటే... జగన్ మీ సంగతి తేలుస్తాం..!!





-మొదటిపేజీ తరువాయి

ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కేంద్రంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుతో కలిసి మంత్రి సవిత అన్న క్యాంటీన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానుద్దేశించి ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో పేదలు, కార్మికులకు రూ.5లకే రుచికరమైన, నాణ్యమైన భోజనం, అల్పాహారం అందించాలన్న లక్ష్యంతో 2018లో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారన్నారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, సాయంత్రం రుచికరమైన భోజనాన్ని అందిస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబు పేదల కడుపు నింపితే, తరవాత వచ్చిన జగన్ వారి పొట్ట కొట్టారన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వైసీపీ రంగులు, ప్రభుత్వ పథకాలకు తన పేరు,శతన తండ్రి పేరు పెట్టుకున్న జగన్... అన్న క్యాంటీన్లకు కూడా తనకు నచ్చిన పేరు పెట్టుకొని నడిపించాల్సిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ప్రారంభించిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 269 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారన్నారు. వాటి ద్వారా కోట్లాది మంది రూ.5లకే తమ కడుపు నింపుకుంటున్నారన్నారు.

సొంత నిధులతో పేదల కడుపు నింపుతున్నా...

2019 తరువాత అధికారంలోకి వచ్చిన జగన్ అన్న క్యాంటీన్లు నిలిపివేయడంతో పేదలు తీవ్ర ఇబ్బందుల పాలయ్యారని మంత్రి సవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు సూచనల మేరకు పెనుకొండ పట్టణం లో అన్న క్యాంటీన్ ను ఏర్పాటు చేశామన్నారు. అప్పటి వైసీపీ ప్రభుత్వం ఆ అన్న క్యాంటీన్ ను అడ్డుకోవాలని కుట్ర పన్నిందన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా పెనుకొండలో అన్న క్యాంటీన్ మూయలేదన్నారు. రోజుకు 400 మంది చొప్పున వెయ్యి రోజుల పాటు అన్న క్యాంటీన్ ను నిర్వహించానన్నారు. ఇప్పుడు గోరంట్లలో పేదలకు కడుపు నింపాలన్న ఉద్దేశంతో సొంత నిధులతో అన్న క్యాంటీన్ ను ప్రారంభిస్తున్నట్లు మంత్రి సవిత తెలిపారు.

తీరు మార్చుకోకుంటే ఖబడ్దార్ జగన్

సూపర్ సిక్స్ సహా ఇతర సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం జోడు గుర్రాల్లా పరుగులు పెట్టిస్తోందని మంత్రి సవిత తెలిపారు. ముఖ్యంగా రాయలసీమను అన్ని రంగాల్లో ముందు నిలిపేలా పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై జగన్ గాని, గొడ్డలి పార్టీ నాయకులు గాని చర్చకు రావాలని సవాల్ విసిరారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, అభివృద్ధిని అడ్డుకున్నా చూస్తూ ఊరుకోబోమని ఖబడ్దార్ అని హెచ్చరించారు. సరైన సమయంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ జగన్, గొడ్డలి పార్టీ నాయకుల సంగతి తేలుస్తారని స్పష్టం చేశారు. సొంత పార్టీ కార్యకర్తలను, నాయకులను పొట్టనపెట్టుకున్న పార్టీ గొడ్డలి పార్టీ సంస్కృతి అని మంత్రి సవిత మండిపడ్డారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ, పెనుకొండ అన్నపూర్ణగా మంత్రి సవిత పేరుగాంచారని కొనియాడారు.

అంతకుముందు అన్న క్యాంటీన్ ప్రారంభానికి విచ్చేసిన మంత్రి సవితకు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. గోరంట్ల బస్టాండ్ నుంచి అన్న క్యాంటీన్ వరకూ సాగిన రెండు కిలోమీటర్ల ర్యాలీలో మంత్రి సవితకు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు గజ మాలలతో బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, పలువురు డైరెక్టర్లు, అధిక సంఖ్యలో కూటమి నాయకులు కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

ఆరోగ్య సంరక్షణ బలోపేతం..!!



పుట్టపర్తి,అక్టోబర్,06: సీమ వార్త సాయంత్రం.

శ్రీ సత్యసాయి జిల్లాలోని గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన, ఉచిత మరియు సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సేవలను చేరువ చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మంగళవారం గణేష్ సర్కిల్ లోని సాయి ఆరామం నందు జిల్లాలో మొత్తం 379 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు మంజూరు కాగా, వాటిలో 292 భవన నిర్మాణాలకు ఆమోదం లభించింది. వీటిలో ప్రాథమిక దశలో 6 మండలాల పరిధిలోని 10 నూతన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర (గ్రామ ఆరోగ్య కేంద్రాల) భవనాలు అన్ని సౌకర్యాలతో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు.నిధుల సమీకరణ ఉ మౌలిక వసతులు ఈ 10 నూతన విహెచ్సి భవనాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పిఎమ్-అభీమ్ 15వ ఆర్థిక సంఘం నిధులు అనుసంధానంతో నిర్మించారు. వీటి నిర్మాణానికి మొత్తం ?327 లక్షలు (?3.27 కోట్లు) వెచ్చించారు.ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం తన సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో సజావుగా అనుసంధానించబడి ఉంటుంది. రోగులను పరీక్షించడం, వ్యాధి నిర్ధారణ, ప్రాథమిక చికిత్స అందించడం మరియు అవసరమైన సందర్భాల్లో ఉన్నత వైద్య కేంద్రాలకు సురక్షితంగా పంపడం ద్వారా సత్వర వైద్య సేవలు అందుతాయి.గర్భిణీ స్త్రీల నమోదు, ప్రసవానికి ముందు మరియు ప్రసవానంతర సంరక్షణ, అధిక ప్రమాదం ఉన్న గర్భిణుల నిరంతర పర్యవేక్షణ, నవజాత శిశువుల ఆరోగ్యం మరియు క్రమం తప్పకుండా రోగనిరోధక టీకాలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తారు.బిపి (హైపర్ టెన్షన్), మధుమేహం (షుగర్), సాధారణ క్యాన్సర్లు, మరియు అంటువ్యాధుల ముందస్తు గుర్తింపునకు స్క్రీనింగ్ నిర్వహించి ఉచితంగా చికిత్స మరియు మందులు అందిస్తారు. వృద్ధుల సంరక్షణ, మానసిక ఆరోగ్యం, కంటి, చెవి-ముక్కు-గొంతు, నోటి ఆరోగ్య పరీక్షలతో పాటు ఉపశమన వైద్య సేవలు అందుబాటులో ఉంటాయి. కౌమారదశలో ఉన్న బాలబాలికలకు పోషణ, ఋతు పరిశుభ్రతపై అవగాహన, కుటుంబ నియంత్రణ కౌన్సెలింగ్ సేవలు అందజేస్తారు.ప్రతి కేంద్రంలో ఆమోదించబడిన 14 రకాల పాయింట్-ఆఫ్-కేర్ రోగనిర్ధారణ పరీక్షలు మరియు 105 రకాల రాష్ట్ర అత్యవసర ఉచిత మందులు అందుబాటులో ఉంచబడ్డాయి.గ్రామ స్థాయిలోనే ఈ ఆరోగ్య కేంద్రాలు మొదటి సంప్రదింపు కేంద్రాలుగా పనిచేయడం ద్వారా అనవసర ప్రయాణ ప్రయాసలు, వ్యాధి నిర్ధారణలో జరిగే జాప్యం మరియు వైద్యం కోసం నిరుపేద కుటుంబాలు పెట్టే సొంత ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామీణ మరియు బలహీన వర్గాల ప్రజలందరూ ఈ ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో డిఎండహెచ్ఓ ఫైరోజా బేగం,డిసిహెచ్ఎస్ శ్రీకాంతి, డిప్యూటీ డిఎండహెచ్ఓ మంజువాణి,ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా సమన్వయకర్త శ్రీదేవి,భాగ్యలక్ష్మి మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తాడిపత్రి రూపురేఖలు మార్చనున్న బైపాస్ రహదారి

త్వరలో అందుబాటులోకి రానున్న 544-డి జాతీయ రహదారి






శరవేగంగా ఫ్లై ఓవర్, రైల్వే బ్రిడ్జి పనులు

తాడిపత్రి అక్టోబర్ 06 సాయంకాలం: తాడిపత్రి పట్టణ ప్రజల చిరకాల వాంఛ అయిన బైపాస్ రహదారి కల నెరవేరబోతోంది. పట్టణంలో నిత్యం నెలకొంటున్న ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన 544-డి జాతీయ రహదారి పనులు తుది దశకు చేరుకున్నాయి. తాడిపత్రి పట్టణం మీదుగా వెళ్లే వాహనాల రద్దీని తగ్గించడంతో పాటు, ప్రయాణ సమయాన్ని ఆదా చేసేందుకు ఈ బైపాస్ రోడ్డు ఎంతగానో ఉపయోగపడనుంది. నంద్యాల జిల్లా నుండి అనంతపురం జిల్లాలోని తాడిపత్రి మండలం బుగ్గ గ్రామం వరకు ఈ రహదారి నిర్మాణం జరుగుతోంది. ఈ జాతీయ రహదారిలో అత్యంత కీలకమైన పెన్నా నదిపై నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ బ్రిడ్జి, అలాగే రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు దాదాపు పూర్తయ్యాయి. నాణ్యత ప్రమాణాలతో, అత్యాధునిక టెక్నాలజీతో ఈ వంతెనలను నిర్మిస్తున్నారు. ఈ రోడ్డు అందుబాటులోకి వస్తే తాడిపత్రి నుండి నంద్యాలకు, అలాగే బెంగళూరు, హైదరాబాద్ వెళ్లే వారికి ప్రయాణం మరింత సులభతరం కానుంది. ప్రత్యేకంగా తాడిపత్రిలో భాగంగా కలిసిపోయిన గణేవారి పల్లి గ్రామ పంచాయతీ కడప రోడ్ వద్ద కూడా ఈ రహదారి పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ బైపాస్ వల్ల తాడిపత్రి పట్టణంలోకి భారీ వాహనాలు రాకుండా నియంత్రించవచ్చు. దీంతో పట్టణంలో ట్రాఫిక్ కష్టాలు తీరడమే కాకుండా రోడ్డు ప్రమాదాలు కూడా గణనీయంగా తగ్గుతాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే ఈ జాతీయ రహదారిని ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. తాడిపత్రి నడిబొడ్డున గతంలో ఇరుకు రోడ్ల వల్ల నిత్యం ట్రాఫిక్ తో ప్రజలు ఇబ్బంది పడేవారు. ఇప్పుడు ఈ బైపాస్ రోడ్డు పూర్తయితే పట్టణ రూపురేఖలే మారిపోనున్నాయి. పారిశ్రామికంగా, వాణిజ్యపరంగా తాడిపత్రి మరింత అభివృద్ధి చెందేందుకు ఈ రహదారి దోహదపడుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

సవితమ్మ సేనపై ఆకాశము నుంచి పూల వర్షం.

.... మంత్రి సవితమ్మ ర్యాలీపై..... మాజీ సర్పంచ్ నిడిమామిడప్ప డ్రోన్ పూల వర్షం.



గోరంట్ల అక్టోబర్ 6 సీమ వార్త సాయంత్రం. గోరంట్ల పట్టణంలోని బస్టాండ్ వద్ద మంత్రి సవితమ్మ సొంత నిధులతో పేద ప్రజల కోసం ఏర్పాటుచేసి ప్రారంభిస్తున్న అన్నా క్యాంటీన్ వేడుకల సందర్భంగా రెడ్డి చెరువు పల్లి మాజీ సర్పంచ్ నిడిమామిడప్ప ఏర్పాటుచేసిన డ్రోన్ పూలవర్షం అందరినీ ఆకట్టుకుంది. పట్టణంలోని విజయకుమార్ మిల్లు వద్ద నుంచి మంత్రి సవితమ్మ ర్యాలీ ప్రారంభం కాగానే అక్కడ నుంచి బస్టాండ్ వరకు టిడిపి నేత నిడిమామిడప్ప ఏర్పాటుచేసిన డ్రోన్ ద్వారా పట్టణ వీధుల్లో అడుగడుగునా ఆకాశం నుంచి పూలు వెదజల్లుతూ మంత్రికి శుభాకాంక్షలు తెలియజేసిన సందర్భం చోటుచేసుకుంది. టిడిపి నేత నిడిమామిడప్ప అన్న క్యాంటీన్ ప్రారంభోత్స వేడుకల కోసం హైదరాబాద్ ప్రాంతం నుంచి ప్రత్యేకమైన డ్రోన్లు తెప్పించడం జరిగిన కార్యక్రమాల్లో ఆటో హైలెట్ గా నిలవడం జరిగింది.

సవితమ్మకు "లక్కీ" మాలతో సన్మానం.

మంత్రి సవితమ్మ ను గజమాలతో సన్మానించిన బిజెపి మండల అధ్యక్షులు.



గోరంట్ల అక్టోబర్ 6 సీమ వార్త సాయంత్రం. గోరంట్ల పట్టణంలో మంగళవారం అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి సవితమ్మ ను గోరంట్ల మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ గజమాలతో ఘనంగా సత్కరించారు. కూటమి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలకు మండల వ్యాప్తంగా బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ అధ్వర్యంలో బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, నాగరాజు యాదవ్, కొర్రు ఆంజనేయులు, లక్ష్మీదేవమ్మ, ముంతాజమ్మ, వెంకటాచలం, పూల గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

మోడీ పేరిట... ఉచిత వైద్య శిబిరం.



గోరంట్ల అక్టోబర్ 6 సీమ వార్త సాయంత్రం. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు 13 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా 12 సంవత్సరాల ప్రధానమంత్రిగా సుదీర్ఘ ఆయన రాజకీయ ప్రస్థానంలో 25 సంవత్సరాలు రాజ్యాధికారంలో కొనసాగుతూ దేశం కొరకు దేశ ప్రజల కొరకు అనేక సంస్కారాలు తీసుకొచ్చి ప్రతి ఇంటికి నేరుగా సంక్షేమ పథకాలు అందించాలన్న సంకల్పంతో సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు పెనుగొండ నియోజకవర్గం గోరంట్ల మండలం పట్టణంలోని మాధవరాయుని దేవస్థానంలో నిర్వహించిన పేద ప్రజలకు మెడికల్ క్యాంపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సునీత గారు బిజెపి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మేదర శ్రీనివాసులు జిల్లా మైనారిటీ మోర్చా ఉపాధ్యక్షులు ఎస్ షబ్బీర్ భాష తదితరులు పాల్గొన్నారు

మంత్రి సవితమ్మ ను సన్మానించిన... పట్టణ మైనార్టీలు.

అక్క మీకు ఎప్పటికీ రుణపడే ఉంటాం.. మైనార్టీ నేత అజంతుల్లా.

గోరంట్ల అక్టోబర్ 6 సీమ వార్త సాయంత్రం. గోరంట్ల పట్టణ ప్రజల సౌకర్యం ఐదు రూపాయలకే కడుపునిండా భోజనం ఏర్పాటు చేయాలన్న ఉద్దేశంతో నిర్మించిన అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి సవితమ్మ ను తెలుగుదేశం పార్టీ సీనియర్ మైనార్టీ నాయకులు అజంతుల్ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు అక్క కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని మా గోరంట్ల పట్టణంలో మీ సొంత ఖర్చులతో అన్నా క్యాంటీన్ ఏర్పాటుచేసి మా ప్రాంత పేద ప్రజల కడుపు నింపుతున్నారు మా ప్రాంత వాసులు ఎప్పటికీ మీకీ రుణపడి ఉంటారని అజంతుల్లా మంత్రికి సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ నబి రసూల్, సైకిల్ షాప్ అమానుల్లా తదితరులు పాల్గొన్నారు.


పల్లెలకు.... హైటెక్ టెక్నాలజీ మొబైల్ ల్యాబ్..!!



-మొదటిపేజీ తరువాయి

పనిచేస్తాయో స్వయంగా చేసి చూసే అవకాశం.రోబోట్ భాగాలు, సెన్సార్ల అనుసంధానం, మోటార్ కంట్రోల్ మరియు ఆటోమేటిక్ మెకానిజమ్స్ పరిచయం.విద్యార్థులు స్వయంగా చిన్న చిన్న రోబోటిక్ ప్రాజెక్టులు తయారు చేసి, టెస్టింగ్ చేయడం ద్వారా తార్కిక ఆలోచన పెంచుకునే అవకాశం. ప్రోగ్రామింగ్ ద్వారా సెన్సార్లు, యాక్చుయేటర్లను ఎలా నియంత్రించవచ్చో ప్రత్యక్ష ప్రదర్శన.భవిష్యత్ సాంకేతికత అయిన ఎంబెడెడ్ సిస్టమ్స్ మరియు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ప్రాథమిక అంశాలపై నైపుణ్యం.కంప్యూటర్‌లో చేసే డిజిటల్ డిజైన్‌ను భౌతిక నమూనాగా మార్చే విధానం.3ణ మోడలింగ్, వివిధ పరికరాల రూపకల్పన మరియు కస్టమ్ ప్రోటోటైపింగ్‌లో 3ణ ప్రింటింగ్ వినియోగంపై ప్రత్యక్ష శిక్షణ.సైద్ధాంతిక విద్యకు -- ఆచరణాత్మక నైపుణ్యాలకు మధ్య వంతెన పుస్తకాల్లో చదివే సైద్ధాంతిక విజ్ఞానానికి పరిశ్రమల్లో అవసరమయ్యే వాస్తవిక సాంకేతిక పరిజ్ఞానానికి మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడమే ఈ ప్రాజెక్ట్ యొక్క ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసి, నూతన ఆవిష్కరణల వైపు ప్రోత్సహించేందుకు ల్యాబ్ ఆన్ వీల్స్ ఒక అద్భుత వేదికగా ఉపయోగపడుతుందన్నారు. జిల్లాలోని వివిధ పాఠశాలలు మరియు కళాశాలలను ఈ వాహనం క్రమబద్ధంగా సందర్శిస్తుందని, ప్రతీ విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కళ్యాణి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి హరికృష్ణ, సీడాప్ జేడీఎం సూర్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి చెన్నకేశవ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు మరియు ఇతర శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సవితమ్మ పాటకు స్టెప్పు లేసిన సుబ్బారెడ్డి.



గోరంట్ల అక్టోబర్ 6 సీమ వార్త సాయంత్రం గోరంట్ల పట్టణంలో మంగళవారం అన్న క్యాంటీన్ ప్రారంభ కార్యక్రమాల సందర్భంగా పట్టణ వీధుల్లో మంత్రి సవితమ్మ భారీ ర్యాలీ నిర్వహిస్తున్న సందర్భంగా సవితమ్మ డీజే సాంగ్స్ కు ర్యాలీలో పాల్గొన్న సీనియర్ నేత , ఏపీఎన్జీవో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి మంత్రి సవితమ్మ పాటకు స్టెప్పులేసి పార్టీ క్యాడర్ ను ఉత్సాహపరిచారు. అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవ వేడుకల్లో సైతం సుబ్బారెడ్డి కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

సీమ వార్త సాయంకాలం

మంగళవారం 6
అక్టోబర్ 2026

గోరంట్లలో... "పచ్చ " ని దసరా పండుగ..!!

.... అన్నా క్యాంటీన్ ప్రారంభ వేడుకల్లో... ఇసుక వేస్తే రాలనంత జనం.





















Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881